www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – I

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – II

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | మొత్తం మార్కులు: 40

సూచన: మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదవండి. మిగతా 2.30 గంటల సమయంలో జవాబులు రాయండి.

సమయం: 2 గం. | పార్టు – A | మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన (పఠనావగాహన)** 20 మార్కులు

**అ) కింది పేరాను చదివి పట్టికను పూరించండి.** 5 మార్కులు

వికృతాకారంలో విరుచుకుపడుతున్న తాటక చేతులను తన నిశిత బాణాలతో రాముడు ఖండించాడు. అయినా ఆవేశంతో మీదికి వస్తున్న తాటక ముక్కు, చెవులను కోశాడు లక్ష్మణుడు. తాటక ఆవేశం రెండింతలైంది. తాను కనిపించకుండా వారిపై రాళ్ల వానకురిపించింది. ఇదంతా గమనించిన విశ్వామిత్రుడు సంధ్యా కాలం సమీపిస్తుంది, ఈ లోపే తాటకను పరలోకానికి పంపమని పురమయించాడు. అసుర సంధ్యాకాలంలో రాక్షసులు మహాబలాన్ని పొందుతారు. ఆ సమయంలో వారిని ఎదుర్కోవడం కష్టం. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రాముడు శబ్దవేధి బాణ ప్రయోగం చేశాడు. క్షణకాలంలో తాటక నేలపై పడి ప్రాణాలను వదిలింది. తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకున్నాడు రాముడు. ఇంద్రాది దేవతలు రాముడిని స్తుతించారు. సంతుష్టుడైన విశ్వామిత్ర మహర్షి రాముడికి ఎన్నో దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు.

| క్ర.సం. | వాక్యం | సంబంధించిన పదం |
|---|---|---|
| 1. | తాటక చేతులను ఖండించింది. | 1 |
| 2. | ఆవేశంతో లక్ష్మణుడి మీదికి వచ్చింది. | 2 |
| 3. | తాటకను పరలోకానికి పంపమన్నది. | 3 |
| 4. | రాముడు చేసిన బాణ ప్రయోగం. | 4 |
| 5. | దివ్యాస్త్రాల అనుగ్రహం పొందింది. | 5 |

**ఆ) కింది పేరాను చదివి ఖాళీలు పూరించండి.** 5 మార్కులు

వ్యవసాయ భూములను ఎలా ఉపయోగించుకుంటామో జీవనోపాధి కోసం బీడు భూములను కూడా ఒక పద్ధతి ప్రకారం ఉపయోగించుకోవచ్చు. అనేక సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఉన్నాయి. గుజరాత్‌లోని 'అమల్' ప్రయోగాన్ని మన రాష్ట్రంలోనూ అమలు చేయవచ్చు. వృత్తి కులాలవారు అనేక మంది పరిస్థితులను బట్టి వృత్తులు మార్చుకుంటారు. చిత్రమేమిటంటే పేదవారు ఎప్పుడూ విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగరు. భూములు లీజుకు ఇస్తే పెత్తందారులకు, దళారులకు, కులపెద్దలకు లాభం వస్తుంది. ఈ విషయంలో పేదలను చైతన్య పరచాల్సిన ప్రభుత్వాలు మరింత ముందుకు రావాలి.

**6.** బీడు భూములంటే ....................

**7.** జీవనోపాధి కోసం రైతులు ఆధారపడేది ....................

**8.** విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగనివారు ....................

**9.** దళారులు చేసే పని ....................

**10.** ప్రభుత్వాలు చేయాల్సిన పని ....................

www.eenadupratibha.net

**ఇ) కింది పద్యాన్ని పూరించి భావం రాయండి.** **5 మార్కులు**

**11.** కులమున్ రాజ్యమున్ ............ వదాన్యోత్తమా

**(లేదా)**

తెలగాణమ్మున గడ్డి ............ దివిన్

**ఈ) కింది పద్యం చదివి ఖాళీలు పూరించండి.** **5 మార్కులు**

కుక్కగోవుగాదు కుందేలు పులిగాదు
దోమ గజముగాను దొడ్డదైన
లోభిదాతగాడు లోకంబు లోపల
విశ్వదాభిరామ! వినురవేమ!

**12.** ఎంత పెద్దగా ఉన్నప్పటికీ దోమ ............... మాత్రం కాదు.

**13.** ....................ఎంత సాధు లక్షణాలున్న ఆవు కాజాలదు.

**14.** కుందేలు ఎన్నటికీ .................... కాలేదు.

**15.** 'విశ్వదాభిరామ'లోని రెండు పదాలు 1. .................... 2. ....................

**16.** ఈ పద్యాన్ని రచించిన కవి ....................

**II. సృజనాత్మకత** **(10 మార్కులు)**

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** పల్లె గొప్పదనంపై వచన కవిత రాయండి.

**18.** తెలంగాణ తల్లి ఔన్నత్యాన్ని తెలుపుతూ కరపత్రం తయారు చేయండి.

**19.** 'దానగుణం విశిష్టమైంది'. దానగుణ ప్రత్యేకతను తెలిపే నినాదాలు రాయండి.

www.eenadupratibha.net

సమయం: 30 ని. | పార్టు – B | మార్కులు: 10

**III. వ్యాకరణం** **(10 మార్కులు)**

★ కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.

**20.** 'ఇక్కాలము' ఏ సంధి? ( )

A) గుణ సంధి B) త్రిక సంధి C) వృద్ధి సంధి D) సరళాదేశ సంధి

**21.** 'పంచభూతాలు' ఏ సమాస పదం? ( )

A) ద్వంద్వ సమాసం B) రూపక సమాసం

C) ద్విగు సమాసం D) సంభావన పూర్వపద కర్మధారయ

**22.** రాజు రివాజులు బూజు పట్టగన్. ఈ వాక్యంలోని అలంకారం ( )

A) వృత్త్యాను ప్రాస B) లాటాను ప్రాస C) ఛేకాను ప్రాస D) రూపకం

**23.** తెలగాణా భవదీయ పుత్రకులలో తీండ్రించు వైష్లవ్య సం. ఇది ఏ పద్య పాదం? ( )

A) ఉత్పలమాల B) చంపకమాల C) శార్దూలం D) మత్తేభం

**24.** కిందివాటిలో వృద్ధి సంధికి చెందిన పదం. ( )

A) దివ్యౌషధం B) విభావశుల్ C) వీరులెప్పుడు D) పరార్థుల్

**25.** పుస్తకం భానుచే చదవబడింది. కర్తరి వాక్యంగా మారిస్తే ( )

A) పుస్తకం భాను చదవలేదు. B) పుస్తకం భానుచే చదవబడలేదు.

C) భాను పుస్తకం చదివాడు. D) భాను పుస్తకంచే చదవబడ్డాడు.

**26.** కిందివాటిలో సంభావన పూర్వపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ. ( )

A) మతపైశాచి B) దేవనదీ C) తెలుగు జెండాలు D) నలుదిక్కులు

**27.** వాక్యంలో ఒక పదాన్ని అర్థ భేదంతో వెంటవెంటనే ప్రయోగిస్తే ( )

A) లాటాను ప్రాస B) ఛేకాను ప్రాస

C) వృత్త్యాను ప్రాస D) అంత్యాను ప్రాస

**28.** 'మ' గణానికి గుర్తులు ( )

A) I I I B) ∪ ∪ ∪ C) I I ∪ D) ∪ ∪ I

**29.** వర్షం వచ్చింది. చెరువు నిండలేదు. సంయుక్త వాక్యంగా మారిస్తే ( )

A) వర్షం వచ్చింది మరియు చెరువు నిండలేదు. B) వర్షం వచ్చింది కానీ చెరువు నిండింది.

C) వర్షం వచ్చింది కానీ చెరువు నిండలేదు. D) వర్షం రాలేదు కాబట్టి చెరువు నిండలేదు.

www.eenadupratibha.net

# సమాధానాలు

## పార్టు – A

**I. అ) కింది పేరాను చదివి పట్టికను పూరించండి.**

వికృతాకారంలో విరుచుకుపడుతున్న తాటక చేతులను తన నిశిత బాణాలతో రాముడు ఖండించాడు. అయినా ఆవేశంతో మీదికి వస్తున్న తాటక ముక్కు, చెవులను కోశాడు లక్ష్మణుడు. తాటక ఆవేశం రెండింతలైంది. తాను కనిపించకుండా వారిపై రాళ్ల వాన కురుపించింది. ఇదంతా గమనించిన విశ్వామిత్రుడు సంధ్యా కాలం సమీపిస్తుంది, ఈ లోపే తాటకను పరలోకానికి పంపమని పురమాయించాడు. అసుర సంధ్యాకాలంలో రాక్షసులు మహాబలాన్ని పొందుతారు. ఆ సమయంలో వారిని ఎదుర్కోవడం కష్టం. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రాముడు శబ్దవేధి బాణ ప్రయోగం చేశాడు. క్షణకాలంలో తాటక నేలపై పడి ప్రాణాలను వదిలింది. తాటక వధతో దుష్ట సంహారానికి పూనుకున్నాడు రాముడు. ఇంద్రాది దేవతలు రాముడిని స్తుతించారు. సంతుష్టుడైన విశ్వామిత్ర మహర్షి రాముడికి ఎన్నో దివ్యాస్త్రాలను అనుగ్రహించాడు.

| క్ర.సం. | వాక్యం | సంబంధించిన పదం |
|---|---|---|
| 1. | తాటక చేతులను ఖండించింది. | 1 |
| 2. | ఆవేశంతో లక్ష్మణుడి మీదికి వచ్చింది. | 2 |
| 3. | తాటకను పరలోకానికి పంపమన్నది. | 3 |
| 4. | రాముడు చేసిన బాణ ప్రయోగం. | 4 |
| 5. | దివ్యాస్త్రాల అనుగ్రహం పొందింది. | 5 |

జ:

| క్ర.సం. | వాక్యం | సంబంధించిన పదం |
|---|---|---|
| 1. | తాటక చేతులను ఖండించింది. | 1. రాముడు |
| 2. | ఆవేశంతో లక్ష్మణుడి మీదికి వచ్చింది. | 2. తాటకి |
| 3. | తాటకను పరలోకానికి పంపమన్నది. | 3. విశ్వామిత్రుడు |
| 4. | రాముడు చేసిన బాణ ప్రయోగం. | 4. శబ్దవేధి |
| 5. | దివ్యాస్త్రాల అనుగ్రహం పొందింది. | 5. శ్రీరాముడు |

**ఆ) కింది పేరాను చదివి ఖాళీలు పూరించండి.**

వ్యవసాయ భూములను ఎలా ఉపయోగించుకుంటామో జీవనోపాధి కోసం బీడు భూములను కూడా ఒక పద్ధతి ప్రకారం ఉపయోగించుకోవచ్చు. అనేక సంక్షేమ కార్యక్రమాలు, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు ఉన్నాయి. గుజరాత్‌లో 'అమల్' ప్రయోగం మన రాష్ట్రంలోనూ అమలు చేయవచ్చు. వృత్తి కులాలవారు అనేక మంది పరిస్థితులను బట్టి వృత్తులు మార్చుకుంటారు. చిత్రమేమిటంటే పేదవారు ఎప్పుడూ విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగరు. భూములు లీజుకు ఇస్తే పెత్తందారులకు, దళారులకు, కులపెద్దలకు లాభం వస్తుంది. ఈ విషయంలో పేదలను చైతన్య పరచాల్సిన ప్రభుత్వాలు మరింత ముందుకు రావాలి.

**6. బీడు భూములంటే .....................**

జ: బీడు భూములంటే పంటలు పండించడానికి కావాల్సిన సౌకర్యాలు లేని భూములు.

**7. జీవనోపాధి కోసం రైతులు ఆధారపడేది ..................**

జ: జీవనోపాధి కోసం రైతులు ఆధారపడేది ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు.

**8. విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగనివారు ...............................**

జ: విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగనివారు పేదవారు.

**9.** **దళారులు చేసే పని ....................................**

జ: దళారులు చేసే పని భూములను లీజుకు ఇప్పించడం.

**10.** **ప్రభుత్వాలు చేయాల్సిన పని ....................................**

జ: ప్రభుత్వాలు చేయాల్సిన పని పేదలను చైతన్య పరచడం.

**ఇ)** **కింది పద్యాన్ని పూరించి భావం రాయండి.**

**11.** **కులమున్ రాజ్యమున్ ............ వదాన్యోత్తమా**

జ: కులమున్ రాజ్యముఁ దేజమున్ నిలుపు మీ కుబ్జుండు విశ్వంభరుం

డలఁతిం బోఁడు త్రివిక్రమస్ఫురణవాఁడై నిండు బ్రహ్మాండముం

గలఁడే మాన్ప నొకండు? నా పలుకు లాకర్ణింపు కర్ణంబులన్

వలదీ దానము గీనముం; బనుపుమా వర్ణిన్ వదాన్యోత్తమా!

భావం: దాతల్లో గొప్పవాడైన ఓ బలిచక్రవర్తీ నీ కులాన్ని, రాజ్యాన్ని, పరాక్రమాన్ని నిలుపుకో. ఈ పొట్టివాడు విష్ణువు కొంచెం మాత్రమే తీసుకొని పోయేవాడు కాదు. మూడు అడుగులతో మూడు లోకాలను కొలిచే త్రివిక్రమ రూపాన్ని పొందుతాడు. బ్రహ్మాండమంతా నిండిపోతాడు. ఎవరూ అతడిని ఆపలేరు. నా మాట విను. దానం గీనం వద్దు. ఈ బ్రహ్మచారిని పంపించు.

**(లేదా)**

ప్ర. **తెలగాణమ్మున గడ్డి ............ దివిన్**

జ: తెలగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము! రా

జలలామం డనువాని పీచమడచన్ సాగించె యుద్ధమ్ము! భీ

తిలిపోయెన్ జగమెల్ల యేమియగునో తెల్యంగరాకన్! దిశాం

చలముల్ శక్రధనుఃపరంపరలతో సయ్యాటలాడెన్ దివిన్

భావం: తెలంగాణలో గడ్డి పోచకూడా కత్తి పట్టి ఎదిరించింది. తాను గొప్ప రాజునని అనుకునేవాడి గర్వాన్ని అణిచేలా యుద్ధం సాగించింది. ఏం జరుగుతుందో తెలియక జగమంతా భయపడిపోయింది. దిగంతాలన్నీ ఆకాశంలో ఇంద్రధనస్సుల వరుసలతో సయ్యాటలాడాయి.

**ఈ)** **కింది పద్యం చదివి ఖాళీలు పూరించండి.**

కుక్కగోవుగాదు కుందేలు పులిగాదు

దోమ గజముగాను దొడ్డదైన

లోభిదాతగాడు లోకంబు లోపల

విశ్వదాభిరామ! వినురవేమ!

**12.** **ఎంత పెద్దగా ఉన్నప్పటికీ దోమ .................. మాత్రం కాదు.**

జ: గజం

**13.** **.......................... ఎంత సాధు లక్షణాలున్న ఆవు కాజాలదు.**

జ: కుక్క

**14.** **కుందేలు ఎన్నటికీ ......................... కాలేదు.**

జ: పులి

**15.** **'విశ్వదాభిరామ'లోని రెండు పదాలు 1. ................ 2. ................**

జ: విశ్వదా, అభిరామ

**16.** **ఈ పద్యాన్ని రచించిన కవి ................**

జ: వేమన

## II. సృజనాత్మకత

**17. పల్లె గొప్పదనంపై వచన కవిత రాయండి.**

**జ: పల్లె గొప్పదనంపై వచన కవిత**

అందమైన చెట్లు – అలరించే పాటలు
వెలతిలేని అనుబంధాలు – వెనక్కి తగ్గని ధైర్యాలు
చిగురు పూసిన ప్రేమలు – చిందులు వేసే యువకులు
పలకరింపుల సౌధాలు – అందమైన నా పల్లెలు
అనురాగపు లోగిళ్లు – ఆత్మీయత జాడలు
అందనంత ఎత్తులో – అలరించే హాయిలో
నా పల్లె సింగారం – అవనికి బంగారం
ఆకాశంలో సింగిడి – నా పల్లె అంగడి
నా పల్లె సౌందర్యం – అందాల మకరందం
నా పల్లె తల్లి – సకల కళల కల్పవల్లి

**18. తెలంగాణ తల్లి ఔన్నత్యాన్ని తెలుపుతూ కరపత్రం తయారు చేయండి.**

**జ: తెలంగాణ తల్లి ఔన్నత్యంపై కరపత్రం**

**జనులారా...**

తెలంగాణ తల్లి స్వచ్ఛమైన కాంతిరేఖతో బతుకు తోవను చూపించేందుకు సిద్ధమైంది. కోటి మంది తెలుగు పిల్లలను ఒడిలో పెంచి, వయసు రాగానే చేతులకు కత్తులను ఇచ్చి నిజాం రాజుతో పోరాడమన్న వీర వనిత. తెలంగాణ స్వాతంత్ర్య పోరాటాన్ని అందరిలో రగిల్చింది. వీరులుగా, యోధులుగా, పరోపకారులుగా అందరినీ తయారు చేసింది. అందరిలో భయాన్ని తొలగించి పోరాట పటిమను నేర్పింది. బతకడమే భారంగా తోచిన సమయంలో తెలుగుదనాన్ని నిల్పింది. విజయం సాధించేందుకు సిద్ధం చేసింది.

తెలంగాణ ప్రజల్లో ఏమీ చేతకాని వారిని కూడా ఉత్తేజపరిచి సిద్ధపరిచింది. సూర్యకాంతులతో విప్లవాత్మకమైన భావాలను నింపింది.

**19. 'దానగుణం విశిష్టమైంది'. దానగుణ ప్రత్యేకతను తెలిపే నినాదాలు రాయండి.**

**జ: నినాదాలు**

✦ ఉండాలి ఉండాలి – దానగుణం ఉండాలి.
✦ పరులకు చేయాలి ఉపకారం – అది పెంచును మనపై మమకారం
✦ ఇతరుల కోసం జీవించు – కీర్తితో మరణించు
✦ ఇతరుల కష్టాన్ని పంచుకో – ఇలలో గౌరవం పెంచుకో
✦ విశిష్టం విశిష్టం – దానగుణం విశిష్టం
✦ దానం చేసే చేతులు – మార్చును తలరాతలు
✦ సకల జీవులను సేవించు – ఆయుర్ధాయంతో జీవించు
✦ పరుల సేవను పెంచుకో – పరమ పవిత్రుడవని అనిపించుకో

## III. వ్యాకరణం

**పార్టు – B**

**20-B; 21-C; 22-C; 23-D; 24-A; 25-C; 26-B; 27-B; 28-B; 29-C.**

**రచయిత: జి. అంజాగౌడ్**



www.eenadupratibha.net